

-273°C నుండి

# ఒక సరళ నిర్వచనం

గరిమెళ్ల నారాయణ

-273$^{o}$C నుండి

# ఒక సరళ నిర్వచనం

## గరిమెళ్ల నారాయణ

కవిత్వం

B-2, Telecom Qtrs, Kothapet,
Hyderabad - 500060 Ph: 90005 28717

*Oka Sarala Nirvachanam*
*Telugu Poetry*
*by* ***Garimella Narayana***

© : Poet

First Edition : January 2016

Cover Design : Brahmam Bhavana Grafix,
Hyderabad, 98482 54745

Poet's Address: Garimella Narayana

Email : narengarimella@gmail.com
Facebook : Ga Garimella Na Narayana

Published by : Vasireddy Publications, Hyderabad

Printed at : Om Sai Grafix, Hyderabad

For copies : Vasireddy Publications,
B-2, Telecom Qtrs, Kothapet
Hyderabad - 500 060
Ph: 90005 28717

For e-book : www.kinige.com

Price : **Rs. 60/-**

# క్రమసంఖ్య


| | | |
|---|---|---|
| 1. | జరుపుకోవలసిన పండగల ప్రయాణమే జీవితం | 17 |
| 2. | కృతజ్ఞతలు | 20 |
| 3. | పర్వతుడా! నీ పాదాలకు నమస్కారం | 21 |
| 4. | కోరిక | 23 |
| 5. | ఊహించడానికేం ఖర్చు కాదులే! | 25 |
| 6. | ఒక ప్రేమలేఖ | 29 |
| 7. | సజీవమైన తలంపువే | 31 |
| 8. | రెక్కలనే బహుమతిగా ఇవ్వు! | 33 |
| 9. | ఒక సరళ నిర్వచనం | 35 |
| 10. | 'మాతృ గ్రహమే మానవతా గ్రహం కూడా!' | 37 |
| 11. | $-273^{\circ}C$ ఒక ప్రామాణికంగా | 39 |
| 12. | రెక్కలు కట్టేవాడు | 42 |
| 13. | యంత్రం | 44 |
| 14. | మొలక | 45 |
| 15. | ప్రశ్న | 47 |
| 16. | ఒట్టు | 49 |
| 17. | ముద్దుల బాధ్యత ఒక రక్షణ కవచం | 50 |
| 18. | స్వప్న జీవన వనం | 52 |
| 19. | ఒక నది స్వగతం | 54 |
| 20. | గురువు | 56 |
| 21. | అంకురార్పణం | 58 |
| 22. | మనిషంటే... మింగేస్తూ మింగేయబడుతున్న జ్ఞాపకం | 60 |
| 23. | ప్రతిజ్ఞ | 63 |

| | | |
|---|---|---|
| 24. | ఆ(యుధ)బల కావాలి | 65 |
| 25. | ఆ నాగరిక ఆనందం | 67 |
| 26. | అయ్యో! నా కంఫర్ట్ జోనా! | 69 |
| 27. | ఆట-విడుపు | 72 |
| 28. | ఉల్క పడింది! | 74 |
| 29. | వద్దే వద్దు | 77 |
| 30. | బహు(ళ) వచనం | 79 |
| 31. | పాఠం చెప్పెయ్యగలం | 81 |
| 32. | యుద్ధాలకు నిర్వచనాలు | 83 |
| 33. | వేసవినుండి చలికి (వర్జీనియాలో) | 85 |
| 34. | గ్రహించాక...? | 88 |
| 35. | బందీ | 89 |
| 36. | జీవ నది | 91 |
| 37. | నీ విలువ | 93 |
| 38. | కారో శిక్షతి శిక్షిత: (అమెరికాలో) | 95 |
| 39. | వ్యక్తిగతం | 97 |
| 40. | తెలుగు భాషే వెలుగు భాషని | 99 |

# సంక్లిష్ట జీవితం... సరళ నిర్వచనం

**నా**కొక మిత్రుడున్నాడు. ఆర్టిస్టు. 'బతుకు ఎలాగూ సంక్లిష్టం, దాన్ని మరింత సంక్లిష్టం చేయడం ఆర్ట్ అవుతుందా' అని కోప్పడుతుంటాడు. కవిత్వమైనా ఏ కళ అయినా జీవితాన్ని మరింత ఎక్కువగా ఆస్వాదయోగ్యం చేయడానికేగాని బతుకు నుంచి దూరం చేయడానికి కాదని తన అభిమతం.

చిన్నపిల్లలు బొమ్మలు గీయడంలోవున్న సరళత్వాన్ని అందుకోవడం చాలమంది వర్ణచిత్రకారులకు చాతకాదని, అది చాతనయ్యే కొద్దీ అతడు గొప్ప కళాకారుడవుతాడనీ పెద్దలు అంటారు. పికాసో, డాలీ వంటి కళాకారులు తమ అతిపరిణత దశలో అలా చేశారు. గుయెర్నికా బొమ్మ దానిలోని గీతలవల్ల ఎంత భయపెడుతుందో, ఆ గీతల సారళ్యంవల్ల అంత భయపెడుతుంది. ఆ బొమ్మలోని గీతలు సంక్లిష్టం అయ్యుంటే చూపరి తన భయాన్ని సంక్లిష్టత వెనుక దాచుకునేవాడు. ఇప్పుడు తనకు దాక్కోడానికి చోటులేదు. భయంకరమైన దానితో ముఖాముఖి తలపడాల్సిందే. భయంకర వాస్తవికతను వాస్తవికతగా ఎదుర్కొనవలసిందే.

సరళమైనదే, సామాన్యమైనదే, నిజంగా భయపెడుతుంది. సరళవాక్కులో అబద్ధం వుంటానికి అవకాశం తక్కువ. రాసేవాడు తన అజ్ఞానాన్ని దాచుకుని ఏదో వుందనిపించి తప్పుకోడం 'సరళ' మార్గంలో కుదరదు. గరిమెళ్ల నారాయణ తన కవిత్వం పుస్తకం పేరులోనే సరళత్వాన్ని ఆవాహన చేయడం బాగుంది.

కవిత్వం బతుకును నిర్వచిస్తుందా? డిఫైన్ చేస్తుందా అని మరొక సందేహం.

తన 'రోబో' నాటకానికి ముందుమాటలో అనుకుంటాను చెక్ రచయిత కార్ల్ చాపెక్ ఓ మాట అన్నాడు. సైన్సు లాగే, మతం లాగే బతుకును తెలుసుకోడానికి (కాగ్నైజ్) మనిషి దగ్గరున్న పనిముట్లలో సాహిత్యం కూడా ఒకటి అన్నాడాయన. సైన్సు, మతం రెండూ ఇవ్వని ఒక వెసులుబాటును కవిత్వం ఇస్తుంది. భారతీయ అలంకారికులు అన్నట్టు కవిత్వం 'కాంతా సమ్మితం'. దానిలో కొంత ఫెమినైనిటీ తప్పక వుంటుంది. చెప్పదలిచింది నయతారంగా చెప్పడం, అన్ని భావోద్వేగాలకన్న ప్రేమకు ఎక్కువగా లోబడడం స్త్రీత్వంలో వుంటుంది. అమ్మ కావొచ్చు, ప్రేయసి కావొచ్చు 'ఆమె' స్వభావమది. మతంలోని అధికారం, సైన్సులోని 'సూత్ర బద్ధత' కవిత్వంలో కుదరవు. కవి నయతారమైన భాష మీద, ప్రేమగా చెప్పే వైఖరి మీద ఆధారపడక తప్పదు. అయినా సైన్సు, మతాల్లాగే కవిత్వం కూడా తన

దారిలో తాను జీవితాన్ని నిర్వచిస్తుంది. జీవితాన్ని కొద్ది మాటల్లోకి తెచ్చి మనకు అర్థం చేస్తుంది.

గరిమెళ్ల నారాయణ ఈ పని చేశారా, చేస్తే ఎలాచేశారు... అది కదా ఇక్కడ మనం మాట్లాడుకోవాలి.

జీవితాన్ని ఒక స్థలంలో ఒక కాలంలో పెట్టి చూస్తేనే బాగా అర్థమవుతుంది. దాన్నే సందర్భం అని కూడా అంటారు. చాలసార్లు భావాల్ని సందర్భానికి అతీతంగా చూడబోయి చతికిలబడుతుంటాం. గరిమెళ్లతో ఆ సమస్య వుండదు. ఆయన సందర్భాలు దాదాపు అన్నీ సార్వజనీనాలు. బహుశా ఆయన సారళ్యతకు అదేమూలం. పర్యావరణం, మానవ విలువలు ఛిద్రమై ఈ భూగోళం ఇంకెన్నాళ్లుంటుందబ్బా అనిపించే కాలానికి అద్దం పట్టే ప్రయత్నం చేశారు గరిమెళ్ల.

***“జీవయోగ్యమైన మరొక గ్రహాన్ని***
***కనుగొనాలని చేసే ప్రయత్నాల పరంపరకన్నా,***
***తనతో భాగమై, మమేకమై,***
***కోటానుకోట్ల జీవకణాల కలబోతై***
***కలసి మెలసి మనగలగాలనుకునే తోటి జీవాల్ని***
***సాకి, సమున్నతంగా కాపాడుకోవడంలోనే మొదటి అడుగు”*** పడాలన్న కవి ఆకాంక్ష ఈ సంపుటి కవితలు చాల వాటిలో వ్యక్తమయ్యింది.

ఇవాళ మన చుట్టూ జీవితంలో ఏవీ కవి ఆకాంక్షకు అనుగుణంగా లేవు. మానవుడు దిద్దుబాట పట్టి, కొత్త బంగారులోకం తయారు చేసుకోక తప్పదు. దానికి ఒకరికి ఒకరు అండగా నిలిచే మనుషులు కావాలి. నా కన్న మానవ జాతి మిన్న అనే స్పృహ పెరగకపోతే అలాంటి లోకం కోసం పని చేయడానికి కనీస ప్రోత్సాహకం (ఇన్సెంటివ్) వుండదు.

అందరం పోయే వాళ్లమే. అది అందరికీ తెలుసు. నేను రేపు వుండను అనుకునే కొద్దీ ఏం అనుభవించినా ఇప్పుడే ఇక్కడే అనుభవించాలని అనిపించడంలో ఆశ్చర్యం ఏముంది? నేను అనుభవించాలంటే వస్తువులు అపరిమితంగా నా చేతిలో వుండాలి. నా చేతికి అడ్డం వచ్చే మరో మానవ హస్తం వుండకూడదు. అసలు మిగిలిన మానవ హస్తాలన్నీ నా అనుభవం కోసమే వుండాలి.

నేను చూస్తున్నాను కాబట్టే సూర్య, చంద్రులు, విశ్వగోళం వున్నాయి అనే 'స్వీయమానసిక వాదా'న్ని కేవలం ఫిలాసఫీగా చెబితే ఎవరూ కాదనరు. పోగా దానికి ఓటేస్తారు. భౌతికం,

వస్తుగతం అయిన భావనల మీద దాడికి ఆ ఫిలాసఫీని ఉపయోగించుకుంటారు. కాని మనిషిలోని స్వార్థానికి మూలం కూడా ఈ స్వీయ మానసిక భావనే. ఎందుకంటే, అలా భావించే మనిషి ఇంకొకరి కోసం.. అదీ రేపు ఎప్పుడో రానున్న మనుషుల(తరాల) కోసం ఎందుకు ఆలోచించాలి?ఇతర్ల కోసం ఆలోచించడానికి అతడికి వున్న పోత్సాహకం ఏమిటి?

ఈ వాస్తవికతను అధిగమించడానికి ఊహలు అవసరమవుతాయి. కలలు అవసరమవుతాయి. మంచి తనాన్ని 'ఊహించి' నిలబెట్టుకోవాలి, తప్పదు. మృత్యుశయ్య మీద చివరి ఊపిరిలో కూడా కలలు కనాలి. ఊహల ఆవశ్యకత మీద ఓ చక్కని కవిత రాశారు గరిమెళ్ల..

*"ఊహించేకదా*
*విధ్వంసకులు*
*ఆకాశ సౌధాలను*
*విమానాలతో ఢీకొట్టారు!*
*ఊహించేకదా*
*హిరోషిమా నాగసాకిలలో*
*అణుబాంబుల చలగాటమాడారు!"* అని ఊహ చేసే విధ్వంసాన్ని పలు విధాలుగా బొమ్మ కట్టిన కవి మానవ రక్షణ కోసం కూడా ఊహనే ఆశ్రయించడం హేతుబద్ధం. 'జీవితాన్ని స్వప్న-దూరాలలో మాత్రమే కొలవడం సాధ్యమని' మరొక చోట అంటాడీ కవి.

*"ఊహలు*
*మరింక ఏ విధ్వంసాలకూ*
*వడిగట్టకుండా నిలువరించేందుకైనా*
*ఊహించు"*

మనిషి తన వినాశాన్ని ఎంత పకడ్బందీగా వూహిస్తాడో కదా? విమానం ఎవరు నడపాలి, అతడిని మానసికంగా ఆ పనికి ఎట్లా తయారు చేయాలి. విమానాశ్రయంలోని యంత్రాంగాన్ని ఎట్లా వాడుకోవాలి, దాడి తరువాత పట్టుబడకుండా ఎలా తప్పుకోవాలి... ఎన్ని విధాలుగా ఎన్ని ఊహలు చేసి వెరిఫికేషన్ ఫాల్సిఫికేషన్ పద్ధతిలో చివరికొక గట్టి ఊహను ఎన్నుకుని.. ఓహ్, అంత శ్రమించీ చేస్తున్నదేమిటి? జస్ట్ ఒక భారీ విధ్వంసం. భారీ ప్రాణహరణం.

ఊహలు చేయడంలో మనిషికి చాల ఇష్టమైనదేదో వుంది. మీ ఇంట్లో ఐదారేళ్ల పాప వుంటే తను కాలాన్ని ఎలా వినియోగిస్తున్నదో ఒకసారి చూడండి. తన ఆటలు మాటలు

అన్నీ ఊహలే. పాపలో మనల్ని కట్టి పడేసేవి తన ఊహలే. పెద్దయ్యాక కూడా మనల్ని చివరివరకూ 'బతికించేది' ఊహలే.

సో, తిరిగి మనల్ని కాపాడుకోడానికి కూడా ఊహలే. 'అందుకే ఊహించు' అంటాడు కవి.

*"వినాశాన్ని దారి మళ్ళించి*
*శాంతి కాంతులు దానికి చూపేందుకైనా*
***ఊహించు"*** అనేసి, బాబోయ్ అంత ఊహించడం మనతో అయ్యే పనేనా అని నిష్క్రియులమైపోకుండా తిరిగి తానే "ఊహించడానికేం ఖర్చుకాదులే!" అని ఊరడిస్తాడు. ఊహించడానికేం ఖర్చుకాదులే అనేదే ఈ పద్యం శీర్షిక. ఈ మాట ఒకే సారి ఊరటా, ఎత్తిపొడుపూ. ఖర్చు కాని పని అంటే ఇంకొంచెం శ్రద్ధగా వింటాం కదా మనం. అది నిజం కూడా. మంచి పనులకు పెద్దగా ఖర్చు కాదు.

గరిమెళ్ల ఇలా అన్నీ మాక్రో విషయాలే రాశాడనుకోనక్కర్లేదు. ఆయన సంసారం, ప్రయాణం, దైనందిన జీవితంలోని ఈతిబాధల వంటి మైక్రో విషయాలనూ వదిలెయ్యలేదు. మనుషుల మధ్య మానవ సంబంధాలకన్న డబ్బు సంబంధాలు ఎక్కువై పోయాయి. అది కల్పించే బాధను.... అదేం పెద్ద బాధ కాదు, మామూలే అన్నట్టు... తేలిగ్గా చెప్పిన తీరు బాగుంది.

ప్రేయసి... ఇంకా భార్య కాదు... కాబోతోంది, ఆమెకు అబ్బాయి రాసే ఉత్తరం ఎలా వుండొచ్చు? అబ్బాయి ఆమె క్షేమం కోరడంతో లేఖ మొదలవుతుంది. అయితే ఈయన గారు ఆమె క్షేమం ఎందుకు కోరుతున్నాడటా?! "హాస్పిటల్కి అనవసరం ఖర్చు చెయ్యాల్సి లేకుండా/నువ్వు క్షేమమనే తలుస్తాను". తరువాత్తరువాత ఈయనకు ఆసుపత్రి ఖర్చు లేకపోవడమనే మహత్తర అవసరం కోసమే ఆమె ఆరోగ్యంగా వుండాలి. ఆమె చాల అందగత్తె అట. ఎంత అందగత్తె? "అష్ట 'ఐశ్వర్యా'లను తలపించే అంద"మట. పోగా ఆమె అష్టైశ్వర్యాల్ని తలచితలచి తన కళ్లు ఫస్టు తారీఖు నాటి జేబుల్లా ఉబ్బిపోతున్నాయిట.

డబ్బు రూపంలో లాభాల లెక్క చూసుకోడంతోనే ఎన్ని సంసారాలు సాగుతున్నాయో చెప్పలేం. ప్రేయసీ ప్రియుల మధ్య సంబంధం మరే మానవ సంబంధం కన్న వున్నతమైనది. దాని గతి ఇలా వుంటే, ఇక ఇతర సంబంధాల గురించి చెప్పేదేముంది?

కొన్నాళ్ల క్రితం ఒకరిద్దరు ఫెమినిస్టు కవులు ఈ నొప్పిని గొప్పగా చెప్పారు. రాత్రి భార్యా భర్త ఒక్కటయ్యే వేళ ఆయన గారు 'మీ జీతం ఇచ్చారా, ఈసారి ఇంక్రిమెంటేమైనా

వచ్చిందా' లాంటి ప్రశ్న అడిగితే ఎంత నొప్పి కలుగుతుందో అని ఒక కవిత. అలాంటి ప్రశ్న భర్తను భార్య అడగదని ఏమీ లేదు. ఆడవాళ్లు ఉద్యోగాలు చేయడం కొత్త కాబట్టి వారికి ఈ పశ్న ఎదురవ్వడం కొత్త, అంతే. గరిమెళ్ల పద్యంలో పాత్రల్ని తారుమారు చేసినా తప్పేం కాదు.

గరిమెళ్ల కవితల్లో భార్య/ప్రేయసితో సహా మానవ సంబంధాలు ఎలా నాశనమయ్యిందీ చెప్పినా, తల్లి, గురువు, బామ్మ వంటి సంబంధాల్ని కాస్త ఎక్కువగానే సమ్మానించారు. మంచి టీచర్ పాఠం ముగించినప్పుడు..

***"దేవున్ని నమ్మిన వాళ్ళకు***
***నమ్మని వాళ్ళకు కూడా***
***ఏదో సాక్షాత్కారం జరిగినట్టు ఉంటుంది"*** అనడం పాఠకులను వాళ్ల వాళ్ల ఇష్ట ఉపాధ్యాయుల వద్దకు తీసుకెళ్తుంది. భక్తి కన్న ఉన్నతమైన భావన కలుగుతుంది. నాకైతే మా రమణమూర్తి సారు, ఆయన చెప్పిన పాఠం గుర్తొచ్చి కళ్లు చెమర్చాయి. నయాగరా చూసిన అనుభవాన్ని నయాగరా దూకుడును తలపించేలా చిన్న చిన్న చరణాలతో రాయడం వంటి కవితా నిర్మాణ పద్ధతులను మెచ్చుకోకుండా వుండలేం. విమాన ప్రయాణం వంటి స్వీయ అనుభవాల విషయంలోనూ అదే పద్ధతి అనుసరించారు గరిమెళ్ల. నిర్భయ ఘటన సమయంలో అనుకుంటా...
***"ఒక తుపాకీ అయ్యుంటె ఎంత బాగుండేది?***
***అవును, ఆ సమయంలో ఆమె, నిజంగానే***
***ఒక తుపాకీ అయ్యుంటే ఎంత బాగుండేది?***
***చండ్ర నిప్పులు కక్కుతూ, ఉరుముతూ, గర్జిస్తూ***
***మృగాల ప్రాణాలు తీయగలిగే బలమైన ఆయుధమయ్యుంటే ఎంత బాగుండేది?"*** అని అలాంటప్పుడు తుపాకి పట్టినా తప్పు లేదని ఆగ్రహం ప్రకటించినా..
***"తుపాకీ ఎప్పుడూ తుపాకీయే...***
***తుత్తునియలు చేయాలనే అనుకుంటుంది***
***ఛిద్రాన్నీ, విచ్ఛిన్నాన్నీ సాకారంచేసుకుని***
***స్మశానాలకు కొత్తబాటలు వెయ్యాలనే అనుకుంటుంది.***
***ప్రతి సమస్యకు పరిష్కారాన్ని***
***పేలడంలోనే కనుగోవాలనుకుంటుంది"*** అని ప్రపంచంలో, ముఖ్యంగా అమెరికా వంటి దేశాల్లో తుపాకి స్వేచ్ఛ సృష్టిస్తున్న ఘోరకలిని నిర్మొహమాటంగా విమర్శించారు. సమస్యల పరిష్కారం కేవలం తుపాకి పేలుడులోనే లేదని స్ఫురణ కల్పించారు.

భూగోళం మీద మానవ జాతి నాశనం కావడానికి శాస్త్రజ్ఞులు చెబుతున్నట్టు ఏ ఉల్కాపాతమో, మంచుయుగం రావడమో అక్కర్లేదు. మనిషిలోని దౌష్ట్యం చాలునని కవి చేస్తున్న హెచ్చరికను (ఉల్క పడింది!) మనుషులు వింటారా? వినరు. ఎప్పుడూ ఇంకొకరి మీద అధికారం చెలాయించాలని, బలిమిని అనుభవించాలని చూసే మానవ హీనత్వం పోనంతవరకు కవి ఆశ ఒక కలే. ఆయనే అంటున్నట్టు

*"ఎక్కడచూడు...!*
*ఆ రెండే...!*
*ఒక పై చెయ్యి*
*ఒక కింద చెయ్యి*
*పై చెయ్యెప్పుడూ హుకుం జారీ చేస్తానంటుంది*
*మీసం మెలేస్తుంటుంది.*
*కిందది బానిసలా పడుండి*
*కిందనే,*
*కింద కిందనే అణిగిమణిగి ఉండాలంటుంది"*

అలా అనుకునే వరకు వినాశం దిశగా ఈ ప్రయాణం ఆగదు. అయినా, కవి ఆశను కోల్పోలేదు...

*"చేతులు రెండూ కలిసి కరచాలనమయ్యే*
*అపురూప ప్రాంతాలకి*
*ఎన్ని వ్యయప్రయాసలకోర్చయినా*
*నేను తప్పక ప్రయాణం కడతాను"* అంటున్నాడు.

మనమూ వెళ్దాం, కవితో కరచాలనం చేసి..

**9 డిసెంబర్ 2015** — హెచ్చార్కె

# జరుపుకోవలసిన పండగల ప్రయాణమే జీవితం

కొత్త సంవత్సరం వచ్చినందుకో
సంక్రాంతి పంటలిచ్చినందుకో
భోగి మంటలతోనో
గాలి పటాలతోనో
ఎలాగైతేనేం
ఆలింగనాలూ ఆప్యాయతల మధ్య
జరుపుకోవడం ఎంత ఆనందం!

ఎప్పుడూ జరుపుకునే వాళ్ళనే కాదు
జరుపుకోని వాళ్ళని కూడా
తోచినట్టూ వీలైనట్టూ
జరుపుకోమనే చెప్పండి.
జరుపుకోవడం అనుభవమే కాదు
అవసరం కూడా!!

వాకిలడిగిందని ముగ్గులేస్తారా?
ద్వారాలు అడిగాయనే తోరణాలు కడతామా?
మనుషులనే కాదు
పశువులతో సహా ప్రకృతిని సైతం
ఎప్పుడో ఒకప్పుడు
ఏదో పేరుతో
అలంకరిస్తూనే ఉంటాం కదా
ఏమీ లేనితనం నుండీ ఏదో ఉన్న తనమే కదా
ఉనికంటే మరి!

పుస్తకము మధ్యలో నెమలి కన్ను పెట్టినట్టో
ఉమ్మెత్తాకు అంచుల్లో మొలకలకై చూసినట్టో
రబ్బరు బొమ్మకు మీసాలు గీసినట్టో
బొమ్మకూ బొమ్మకూ పెళ్ళి చేసినట్టో
అమావాస్య చీకట్లలో దీపాలు అమర్చినట్టో
అనునిత్యం జరుపుకోవడమే కదా జీవితం!

జీవితం పొడవునా
పేర్లు పెట్టినవే కాకుండా
ఏ పేరూ పెట్టనివీ పండగలు ఉంటుంటాయి
బోర్లా పడ్డ రోజు బొబ్బట్లతోనూ
అడుగులేసిన రోజు అరిసెలతోనూ
పలికిన నాడు పంచదార చిలకలతోనూ
పది మంది నాలుకల మీదా తీపైనట్టు
సందర్భాన్ని సృష్టించో
సృష్టించిన దానికి స్పందించో
జరుపుకుంటూనే ఉండాలి.

మైలు రాళ్ళనే కాదు
మీటరు మీటరుకీ ఉన్న రాయిని గుర్తించి
చిన్నదో పెద్దదో
పండగొకటి చేసుకుంటూనే ఉండాలి

పడిపోయి దెబ్బ తగిలినప్పటి పాఠాలుంటాయి
అందుకోబోయి అలసినట్టి ఆరాటపు అనుభవాలుంటాయి
నేర్చుకుంటున్నప్పుడూ

నేర్చుకుని ప్రయత్నిస్తున్నప్పుడూ
ప్రయత్నించి ఫలించినప్పుడూ
జరుపుకోకుండా ఎలా ఉండగలం?

జరుపుకోవడం మరొకరి దుఃఖం కానప్పుడు
జరుపుకోవడం వేరొకరి చెవుల్లో జోరీగ కానప్పుడు
జరుపుకోకుండా ఎలా ఉండగలం?

కళ్ళున్నందుకు
కళ్ళ నిండా ఆరోగ్యమైన చూపున్నందుకు
కాళ్ళున్నందుకు
కదలికున్నందుకు
నిండా పరిపూర్ణ జీవమున్నందుకు
జీవించి ఆనందించాలనే కోరిక ఉన్నందుకూ
జరుపుకోవాలి కదా!

నైరాశ్యాల నుండి
దాస్యాల నుండి
యాంత్రికపు మూసల నుండీ బయటపడి
తలెత్తుకుని విరబూసి తిరిగేట్టు
కొత్తగా కొత్త సంవత్సరంలా
కాలంతో కదులుతూ కవిత్వీకరిస్తూ
జరుపుకుంటూనే ఉందాం.

(కౌముది అంతర్జాల మాస పత్రిక, జనవరి, 2015)

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Oka+Sarala+Nirvachanam**

* * *